manavishwam.com

మన విశ్వం

VOICE OF THE PEOPLE-POWER OF TRUTH

తెలుగు వార్తా దినపత్రిక

MANAVISHWAM TELUGU DAILY

మనిషి ఇబ్బందుల్లో పడే
రెండు సందర్భాలు
డబ్బులు పొదుపు
చేయలేనప్పుడు...
మాటలు అదుపు
చేయలేనప్పుడు....

వరంగల్ | సంపుటి : 01 | సంచిక : 40 | సోమవారం, జూలై 27 2026 | పేజీలు - 8 | వెల : 5/-

# 21 ఏళ్లకే ఎమ్మెల్యే.. ఎంపీ!

- 25 ఏళ్ల నిబంధన ఎందుకు?..
- వయోపరిమితి తగ్గించాలన్న సీఎం రేవంత్
- ఆగస్టులో అసెంబ్లీ తీర్మానం.. కేంద్రానికి ప్రతిపాదన



**హైదరాబాద్, జూలై 26 (మన విశ్వం):**
దేశ రాజకీయాల్లో యువతకు మరింత ప్రాధాన్యం కల్పించే సమయం వచ్చిందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఎంపీ, ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి ప్రస్తుతం ఉన్న 25 ఏళ్ల కనిష్ట వయోపరిమితిని 21 ఏళ్లకు తగ్గించాలని కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేపట్టాలని సూచించారు. దేశ పరిపాలనలో యువతకు మరిన్ని అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా తెలంగాణ శాసనసభలో ప్రత్యేక తీర్మానం చేసి కేంద్రానికి పంపనున్నట్లు ప్రకటించారు. 21 ఏళ్ల యువకులు ఐఏఎస్, ఐపీఎస్ వంటి సివిల్ సర్వీసుల్లో ఎంపికై ప్రభుత్వ యంత్రాంగాన్ని నడిపించే బాధ్యతలు చేపడుతున్నప్పుడు, ప్రజాప్రతినిధులుగా ఎన్నికల్లో పోటీ చేయడానికి మాత్రం 25 ఏళ్ల పరిమితి ఎందుకని సీఎం ప్రశ్నించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో యువత భాగస్వామ్యం పెరగాల్సిన అవసరం ఉందని, రాజకీయాల్లో కొత్త తరం నాయకత్వానికి మార్గం సుగమం చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ అంశంపై వచ్చే ఆగస్టు నెలలో తెలంగాణ శాసనసభలో మిగతా 2లో...

# పగకు నిప్పంటించారు!

- రాజకీయ కక్షతో కాంగ్రెస్ నేత సజీవదహనం ఏడుగురు అరెస్ట్.. మరో నిందితుడి కోసం గాలింపు



**వరంగల్, జులై 26(మన విశ్వం):**
రాజకీయ ఆధిపత్యం, పాత కక్షల నేపథ్యంలో కాంగ్రెస్ నాయకుడిని పెట్రోల్ పోసి దారుణంగా హత్య చేసిన ఉదంతంలో ఏడుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత వివరాలు మిగతా 2లో...

## ప్రజా భవన్‌లో
# ఘనంగా బోనాలు



- నల్లపోచమ్మకు బోనం సమర్పించిన భట్టి విక్రమార్క
- కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు
- రాష్ట్ర సుభిక్షం కోసం మంత్రులు, ప్రజాప్రతినిధుల ప్రార్థనలు

**హైదరాబాద్, జూలై 26 (మన విశ్వం):**
తెలంగాణ ఆధ్యాత్మిక, సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచే బోనాల ఉత్సవాలు ఆదివారం ప్రజా భవన్‌లో భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగాయి. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తన కుటుంబ సభ్యులతో కలిసి నల్లపోచమ్మ అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొండా సురేఖ, ధనసరి సీతక్క, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తదితరులు తమ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. రాష్ట్ర ప్రజల ఆయురారోగ్యాలు, శాంతి, సుభిక్షం, సంక్షేమం కోసం ప్రత్యేక మిగతా 2లో...

## గుండెపోటుతో పెద్ది
# అస్వస్థత

- వైద్యుల పర్యవేక్షణలో చికిత్స



**హనుమకొండ, జూలై 26 (మన విశ్వం):**
బీఆర్ఎస్ సీనియర్ నేత, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదివారం గుండెపోటుకు గురై తీవ్ర అస్వస్థతకు లోనయ్యారు. హనుమకొండలోని ఆయన నివాసంలో ఒక్కసారిగా అస్వస్థతకు గురికావడంతో కుటుంబ సభ్యులు వెంటనే రోహిణి ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు అత్యవసర చికిత్స అందించి పరిస్థితిని కొంత మేర నిలకడగా మార్చిన అనంతరం, మిగతా 2లో...

## విద్యార్థులను రెచ్చగొట్టొద్దు..
# వారు అగ్గిరవ్వలు

- నీట్ లీకేజీపై విద్యార్థుల నిరసన చారిత్రాత్మకం
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్



**హైదరాబాద్, జులై 26(మన విశ్వం):**
కేంద్ర ప్రభుత్వ వైఫల్యాల వల్ల జరిగిన నీట్ ప్రశ్నాపత్రం లీకేజీకి నిరసనగా ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద విద్యార్థులు, యువత చేపట్టిన ఉద్యమం దేశ చరిత్రలోనే నూతన అధ్యాయాన్ని లిఖించిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ పేర్కొన్నారు. విద్యార్థి లోకం ఐక్యంగా పోరాడటంతోనే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయక తప్పలేదని ఆయన మిగతా 2లో...

# కార్గిల్ వీరులకు నివాళి

- పరేడ్ గ్రౌండ్స్‌లో అమర జవాన్లకు ఘన వందనం
- కార్గిల్ విజయ్ దివస్ దేశ గర్వానికి ప్రతీక
- వీర జవాన్ల త్యాగం చిరస్మరణీయమని వ్యాఖ్య
- యువతకు దేశభక్తి స్ఫూర్తిగా



**హైదరాబాద్, జూలై 26 (మన విశ్వం):**
కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లోని వీరుల సైనిక స్మారక స్థూపం వద్ద భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు అమర జవాన్లకు ఘన నివాళులు అర్పించారు. మాతృభూమి రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన వీర సైనికుల సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. దేశం కోసం తమ జీవితాలను అర్పించిన అమరవీరుల త్యాగం చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. కార్గిల్ విజయ్ దివస్ భారత సైన్యం అజేయ ధైర్యానికి, అసమాన పరాక్రమానికి, అచంచల సంకల్పానికి ప్రతీక అని రామచందర్ రావు పేర్కొన్నారు. క్లిష్ట పరిస్థితుల్లో కార్గిల్ పర్వత శిఖరాలపై భారత సైనికులు అపూర్వ శౌర్యాన్ని మిగతా 2లో...

## క్లీన్‌స్వీప్‌తో ముగిసిన
# భారత్ చైత్రయాత్ర

- వైభవ్ 81 పరుగుల మెరుపులు.. మయాంక్‌కు మూడు వికెట్లు



**స్పోర్ట్స్ ప్రతినిధి, జూలై 26 (మన విశ్వం):**
జింబాబ్వేపై యువ భారత జట్టు మరోసారి పూర్తి ఆధిపత్యం చాటింది. మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో చివరి పోరులోనూ సమష్టి ప్రదర్శన కనబరిచి 35 పరుగుల తేడాతో విజయం సాధించిన భారత్.. సిరీస్‌ను 3-0తో క్లీన్‌స్వీప్ చేసింది. బ్యాటింగ్‌లో యువ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ మెరుపులు మెరిపించగా, మిగతా 2లో...

